

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు అనుమతి ఇవ్వండి

- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయండి
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ కు నిధులు ఇవ్వండి
- రీజినల్ రింగ్ రైల్... డ్రైపోర్ట్‌లు మంజూరు చేయండి
- సెమీ కండక్టర్ మిషన్‌కు అనుమతించండి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి







**హైదరాబాద్, ఫిబ్రవరి 26, నవభూమి ప్రతినిధి-** హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి ఉద్దేశించిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-%××%కు అనుమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-2 కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతించాలని అభ్యర్థించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత (కనెక్టవిటీ) సులభమవుతుందని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని పీఎంను సీఎం కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్‌లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని పీఎం మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు.




# నవభూమి

## తెలంగాణ అనుబంధం

27 ఫిబ్రవరి,2025 గురువారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# వేములవాడ అభివృద్ధిని కొనసాగించాలి

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, ఫిబ్రవరి 26, నవభూమి ప్రతినిధి-** లిఆలయ అభివృద్ధికి కేసిఆర్ హయాంలో 250 కోట్లు ఖర్చు చేశాం సిరిసిల్ల చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై వేధింపులు ఆపాలి కేటీఆర్ ఫోటో పెట్టుకున్నందుకు టీ స్టాల్ ను తీసేయించిన దుర్మార్గపు ప్రభుత్వం.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాజన్న సిరిసిల్ల జిల్లా అంటేనే చేనేత జిల్లాగా పేరుపొందింది.. చేనేత కార్మికుల కోసం కేటీఆర్ గారు అనేక కార్యక్రమాలు చేపట్టారు వేములవాడలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మహాశివరాత్రి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత వేములవాడ: ప్రముఖ శైవ క్షేత్రమైన వేములవాడలో బీఆర్ఎస్ పార్టీ హయాంలో మొదలైన అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారిన అభివృద్ధి కొనసాగాలని అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....తెలంగాణకు కొంగుబంగారం లాంటి రాజరాజేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. వేములవాడ అభివృద్ధికి కేసిఆర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం కేసీఆర్ రూ. 250 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. అయితే, ప్రభుత్వాలు మారినంత మాత్రాన అభివృద్ధి ఆగవద్దని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో గుడి చెరువు వద్ద 30 ఎకరాలను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆలయానికి అందించిందని, ప్రస్తుతం అక్కడ అభివృద్ధి జరగడం లేదని స్థానికులు చెబుతున్నారని, కాబట్టి అక్కడ అభివృద్ధి పనులను కొనసాగించి త్వరగా పూర్తిచేయాలని సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అంటేనే చేనేత జిల్లాగా పేరు పొందిందని, చేనేత కార్మికుల కోసం నాడు మంత్రిగా కేటీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయడం లేదని, తద్వారా సిరిసిల్ల మళ్లీ ఉరిసిల్లగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, అన్ని నియోజకవర్గాలను ప్రభుత్వం సమానంగా చూడాలని సూచన చేశారు. సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ వేధింపులు ఎక్కువయ్యాయని, కేటీఆర్ ఫోటో పెట్టుకున్నందుకు టీ స్టాల్ ను తీసేయించిన దుర్మార్గపు ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి ఇంత భేదభావం అక్కరలేదని, తక్షణమే ఇట్లాంటి కక్షపూరిత వ్యవహారాలను విరమించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు

# జీహెచ్ఎంసీ నిర్లక్ష్యంతో 2 ప్రాణాల బలి

**కార్వాన్-నవభూమి:** గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారుల నిర్లక్ష్యంతో రెండు నిండు ప్రాణాలు బలయ్యాయి. చెరువును శుభ్రం చేసేందుకు అందులోకి దిగిన తండ్రీ కొడుకులు నీట మునిగి చనిపోయారు. ఈ ఘటన బుధవారం హైదరాబాద్ లంగర్‌హౌజ్‌లోని హుడాపార్కు చెరువులో జరిగింది. హుడా పార్కు చెరువును శుభ్రం చేసేందుకు ఔట్ సోర్సింగ్ విభాగంలో పనిచేసే మహ్మద్ ఖరీమ్ (38) అందులోకి దిగాడు. శివరాత్రి సందర్భంగా పాఠశాలకు సెలవు ఉండడంతో స్థానికంగా 9వ తరగతి చదువుతున్న ఖరీమ్ కొడుకు సోహెల్ (15) కూడా తండ్రికి సాయం చేసేందుకు చెరువులోకి దిగాడు.

వీరిద్దరూ చెరువులో గడ్డిని తొలగిస్తుండగా, లోతైన ప్రాంతానికి వెళ్లిన సోహెల్ అక్కడ బురదలో ఇరుక్కుపోయి నీట మునిగాడు. అతడిని కాపాడేందుకు వెళ్లిన తండ్రి ఖరీమ్ కూడా బురదలో చిక్కుకుపోయి నీట మునిగి ప్రాణాలు విడిచాడు. తోటి ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు చేరవేశారు. బీఆర్ఎఫ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని అరగంట వ్యవధిలో రెండు మృతదేహాలను వెలికి తీశారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి, ఫిబ్రవరి 26 ( నవభూమి)** దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె.రాజిరెడ్డి మాతృమూర్తి కుదురుమాళ్ళ రాంచేంద్రమ్మ (80) అనారోగ్యంతో నాలుగేళ్లుగా మంచానికే పరిమితమై మంగళవారం రాత్రి తొమ్మిది గంటలకు మృతి చెందాగా బుధవారం మధ్యాహ్నం దోమలో జరిగిన అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డిలు పార్టీ నాయకులతో కలిసి అంతిమ యాత్రలో చివరి వరకు పాల్గొని "మట్టి" వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం మాజీ డీసీసీబి చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి పార్థివాదేహానికి నివాళులు అర్పించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి మల్లేశం, మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య,మాజీ కో అప్షన్ సభ్యులు ఖాజాపాష,మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్,మచ్చేందర్ రెడ్డి,నాయకులు బిచ్చిరెడ్డి,ఆంజనేయులు,కృష్ణరెడ్డి,వార్ల రమేష్,సూర్య ప్రకాష్ రెడ్డి,శశిధర్ రెడ్డి,సంతోష్,శ్రీనివాస్ రెడ్డి,మైనొద్దీన్, తదితరులు పాల్గొన్నారు

# మహాశివరాత్రి సందర్భంగా వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ



**మెదక్ నవభూమి ప్రతినిధి:** మహాశివరాత్రి ని పురస్కరించుకుని వాసవి క్లబ్, వాసవీ వనితా క్లబ్ అద్వర్యంలో పండ్లను పంపిణీ చేశారు. బుధవారం మహా శివరాత్రి సందర్భంగా వాసవీ క్లబ్ అధ్యక్షులు బెజుగం విట్టలేష్ గుప్తా,వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు బెజుగం విమల రాణిల ఆధ్వర్యంలో ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి, వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలు గా ఇలాంటి సేవ కార్యక్రమాలు చేపడు తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా నిరుపేదలకు ఆపద సమయంలో సైతం సేవలు అందజేసినట్లు వెల్లడించారు .కార్యక్రమం లో కార్యదర్శి వినేష్ జిల్లా కో ఆర్డినేటర్ సిర్నా శారద,జోన్ కోఆర్డినేటర్ కుకునారపు బాలరాజు తధితరులు పాల్గొన్నారు

# మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**టేకులపల్లి ఫిబ్రవరి 26 నవభూమి ప్రతినిధి:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి ఎస్) అత్యవసర సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ మాట్లాడుతూ మార్చి 1 న ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు జిల్లా, మండల, గ్రామ గ్రామాన వారికి ఎమ్మార్పీఎస్ ఘనంగా నివాళులు అర్పించాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ వాళ్ళ త్యాగాల వల్ల వచ్చినందున ఎస్సీ వర్గీకరణ వాళ్లకి అంకితం. మాదిగ జాతి వారి త్యాగాలను ఎల్లప్పుడూ స్మరిస్తూనే ఉంటుందని అన్నారు. లక్ష డబ్బులు, వేల గొంతుల కార్యక్రమం రద్దు కాలేదని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని, మార్చి 10 తర్వాత ఎప్పుడైనా జరగవచ్చునని, ఇంకా డప్పులు కొనుగోలు ఆపవద్దని ఆయన అన్నారు. మహాజన నేత మంద కృష్ణ మాదిగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, ఎస్సీ వర్గీకరణ పంపకాలలో లొసుగులను ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణ కమిషన్ చైర్మన్ అక్బర్ కి విన్నవించారని, ఎస్సీలలో ఏ వర్గం కూడా అసంతృప్తిగా ఉండకుండా, న్యాయబద్ధంగా సూత్రప్రాయంగా తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. ఈనెల 24న హైదరాబాదులో మంద కృష్ణ మాదిగను ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగట్ల ఎంకన్న మాదిగ బొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు.

# మహాశివరాత్రి సందర్భంగా భక్తమయమైన శైవ క్షేత్రాలు





**చేగుంట ఫిబ్రవరి 27 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని పలు శివాలయ లలో ఉదయం సూర్యోదయం నుండి భక్తులు మహాశివరాత్రి పురస్కరించుకొని అభిషేకాలు ఉపవాస దీక్షలతో శైవ క్షేత్రాలు భక్తమయంతో మహాశివరాత్రి పురస్కరించుకొని భక్తులు భారీ సంఖ్యలో ఉపవాస దీక్షలో ఉన్నారు అందులో భాగంగా శ్రీశ్రీ అగ్రహారం శివాలయం జాతర మహెూత్సవం చేగుంట మండలంలోని రాంపూర్ గ్రామంలో పూర్వం 500 సంవత్సరాల క్రితం అడవిలో వేలసిన శ్రీ సంతాన సోమేశ్వర స్వామి కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమై భక్తజనులను భక్తి ముక్తి కోరుకునే కోరికలు తీరుస్తున్న అశేష జనులను ఆకర్షిస్తున్న శివాలయం రాంపూర్ శివాలయం చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా సుదీర్ఘ ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో పాల్గొని సంతాన సోమేశ్వర స్వామి ఆలయానికి భారీ సంఖ్యలో భక్తజనులు పాల్గొంటారు బుధవారం రోజున రుద్రాభిషేకం సహస్ర పుష్పార్చన వివిధ సాంస్కృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అనంతరం గురువారం రోజున అభిషేకం అన్న పూజా అన్నదాన కార్యక్రమానికి మొక్కుబడులు బోనాలు ఉదయం నుండి బుర్రకథ కాలక్షేపం కలదు చేగుంట మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొనవలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు

# నిరంతర పోరాట యోధుడు

# భారత ప్రభుత్వ విప్ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

■ వికారాబాద్ కోఆర్డినేటర్ వడ్ల నందు



**మోమిన్ పేట ఫిబ్రవరి 26 (నవభూమి ప్రతినిధి)-** నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేసే పోరాట యోధుడు భారత ప్రభుత్వ విప్ చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అని వికారాబాద్ కోఆర్డినేటర్ దిశా కమిటీ సభ్యుడు వడ్ల నందు పేర్కొన్నారు బుధవారం మోమిన్ పేట మండల కేంద్రంలో అనాధ బాలబాలికల మధ్య జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడూ ప్రజల కోసం నిరంతరం పోరాడే వ్యక్తి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అని ఆయన కొన్ని యాడారు జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చెక్కులను పంపిణీ చేశారు చెవెళ్ళ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మోమిన్ పేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులుగొంగు లూరి ఆశీ రెడ్డి అధ్యక్షతన కేక్ కట్ కట్ చేసి హెల్ప్ ఆల్ సొసైటీ ప్రాంగణంలో మండలంలో 2024 సంవత్సరంలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థిని విద్యార్థులకు2500 రూపాయల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి మాజీ అధ్యక్షులు ఎన్ భుజంగ రెడ్డి నర్సింహారెడ్డి, బీజేవైఎం జిల్లా ఆర్టిఏ సభ్యుడు ఎల్ రఘునాథ్ రెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ ఎం మహిపాల్ బుచ్చిరెడ్డి ఎం నరసింహారెడ్డి నరసింహారెడ్డి మా ణయ్య, వెంకట్ రెడ్డి భాను ప్రకాష్ దామోదర్ నగేష్ శ్రీకాంత్ ప్రశాంత్ అనిల్ హెల్ప్ ఆల్ సొసైటీ నిర్వాహకుడు సుందర్ బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ అట్లాస్‌లో బీఆర్ఎస్ ఛాయలు,

# టీజీడీపీఎస్‌లో పది మందిపై వేటు

**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ డెవల్‌పమెంట్ అండ్ ప్లానింగ్ సొసైటీ(టీజీడీపీఎస్) ఇటీవల రూపొందించిన 'అట్లాస'లో కొన్ని చోట్ల.. గత ప్రభుత్వం హయాంలో అమలైన పథకాల పేర్లు, కాళేశ్వరం గురించిన వివరాలను యథావిధిగా కొనసాగించిన వ్యవహారంలో ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. టీజీడీపీఎస్ సీఈఓ షేక్ మీరా, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరమణ సహా ఐదుగురు అధికారులను సాధారణ పరిపాలన శాఖ(జీఏడీ)కు సరెండర్ చేసింది. మరో ఐదుగురు ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని విధుల నుంచి రిలీవ్ చేసింది. బీఆర్ఎస్ హయాంలో తీసుకువచ్చిన రైతు బంధు పథకం పేరును కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాగా మార్చింది. కానీ, అట్లాసలో 'రైతు బంధు' పేరునే కొనసాగించారు. కాళేశ్వరంలో తీవ్ర అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణకు ఆదేశించగా.. అట్లాసలో దాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అత్యంత కీలకమైన(ఫ్లాగ్‌షిప్) ప్రాజెక్టుగా పేర్కొన్నారు. ఈ అట్లాసను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గతవారం ఆవిష్కరించారు. అట్లాసలో గత ప్రభుత్వపు వ్యాఖ్యలు ఉన్న విషయం ఆలస్యంగా సీఎంవో దృష్టికి వచ్చింది. సీఎం రేవంత్ వెంటనే చర్యలకు ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకే పది మందిపై చర్యలు తీసుకున్నారు. ఇదిలా ఉండగా, కొత్త అట్లాస్ వ్యవహారం రాజకీయంగా, అధికార యంత్రాంగంలోనూ తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రభుత్వ యంత్రాంగంలో బీఆర్ఎస్ 'కోవర్టులు' ఉన్నారా, ఆ పార్టీకి ఇంకా సహకరిస్తున్నారా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

కొంత మంది ఐఏఎసలు, ఐపీఎసలు ఇంకా బీఆర్ఎస్ భ్రమల్లో ఉన్నారని, గత ప్రభుత్వాలకు ఇంకా వంత పాడితే యంత్రాంగాన్ని మొత్తం ప్రక్షాళన చేయాల్సి ఉంటుందని పలువురు ప్రజాప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. అట్లాస్ రూపకల్పనలో టీజీడీపీఎస్ బాధ్యతారహితంగా వ్యవహరించిందని, వివిధ శాఖల నుంచి వచ్చిన సమాచారాన్ని నిర్ధారించుకోకుండా 'కట్ అండ్ పేస్ట్' పద్ధతిలో కూర్చిందని ఆరోపిస్తున్నారు. మరోవైపు, ఇదే అట్లాసను పరిశీలించి, ఆమోదముద్ర వేసిన రాష్ట్ర ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీపకుమార్ సుల్తానియాపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఉద్యోగ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. కింది స్థాయి సిబ్బందిపై వేటు వేయడాన్ని నిరసిస్తూ ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇవ్వడానికి సిద్ధమవుతున్నాయి. తెలంగాణ అట్లాసను ప్రతీ ఏడాది విడుదల చేస్తారు. అందులో రాష్ట్ర భౌగోళిక పరిస్థితులు, జనాభా, విద్య, ఆర్థిక అంశాలు, వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగం తదితర సమాచారం అంతా గ్రాఫిక్స్ రూపంలో ఉంటుంది. ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్(డీఈఎస్) సాయంతో టీజీడీపీఎస్ ఈ అట్లాసను రూపొందించి విడుదల చేస్తుంది.

## వేలాల జాతరలో శానిటేషన్ పనులను పర్యవేక్షించిన అధికారులు







**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 26 (నవభూమి):** జైపూర్ మండలంలోని వేళాల గ్రామ పంచాయతీలో మహా శివరాత్రి సందర్భంగా వేళాల గట్టు మల్లన్న స్వామి జాతర నిర్వహణ కొరకు జరుగుచున్న పారిశుధ్య కార్యక్రమాలను జిల్లా పంచాయితీ అధికారి వెంకటేశ్వర్లు, గట్టు మల్లన్న స్వామి దర్శనము చేసుకొని, శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా జాతరకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించడం జరిగింది. మరియు జాతర యందు ప్లాస్టిక్ ను నిషేధించి నందున జాతరకు వచ్చే భక్తులు ప్లాస్టిక్ వస్తువులు వాడకుండా స్టీల్ గ్లాసులు మరియు స్టీల్ వస్తువులు వెంట తీసుకుని వచ్చి వినియోగించుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో ఎంపీవో శ్రీపతి బాపు రావు, గ్రామ ప్రత్యేక అధికారి/డిఈ ఆర్డబ్ల్యూ ఎస్ విద్యాసాగర్, పంచాయతీ కార్యదర్శి ఎస్.రాకేష్, లోకుల ప్రశాంత్,ఇతర అధికారులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## బనిగండ్లపాడులో 2 రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు

**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 27:** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలను బుధవారం ఎస్సై వెంకటేష్,ఆలయ కమిటీ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి,వైస్ చైర్మన్ పెద్దమళ్ళ మోహన్ రావు,మాజీ సొసైటీ చైర్మన్ యన్నం సత్య నారాయణరెడ్డి,గ్రామ పెద్దలు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసం,స్నేహ భావం, నాయకత్వపు లక్షణాలు పెంపొందు తాయని అన్నారు. ఈ పోటీలో 35 టీములు వచ్చినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులుబొగ్గుల రామచంద్ర రెడ్డి, ఎదురు కృష్ణా రెడ్డి,బాణాలశ్రీనివాసరావు, శాగం లక్ష్మి కుమార్ రెడ్డి,బొగ్గుల చిన్న శ్రీనివాస రెడ్డి,పెద్ద మళ్ళ రాంబాబు, తాళ్లూరు నాగరాజు,తల్లపరెడ్డి రామిరెడ్డి, పెద్దమళ్ళ శ్రీనివాసరావు,నాగభూషణ్ రెడ్డి, పీఈటీలు గూడూరు సత్యనారా యణ రెడ్డి, రమేష్ బాబు,తల్లపురెడ్డి గోపి,క్రీడాకారులు పాల్గొన్నారు.

## అశ్వాపురం పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తాసిల్దార్ స్వర్ణ ఎస్సై తిరుపతిరావు

**అశ్వాపురం ఫిబ్రవరి 26 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల లో తెలంగాణలోని ఏడు ఉమ్మడి జిల్లాలో గురువారం జరిగే గ్రాడ్యుయేట్, టీచర్ కోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగాఅశ్వాపురం మండల కేంద్రంలోని జెడ్పిఎస్ఎస్ పాఠశాల 79వ పోలింగ్ కేంద్రాన్ని బుధవారం అశ్వాపురం తహసిల్దార్ స్వర్ణ,ఎస్సై తిరుపతిరావు ఏర్పాట్లను పరిశీలించారు

## డ్రైనేజీ దుర్గంధంతో ప్రజలు పరేషాన్





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 26 (నవభూమి):** భీమారంలోని పెరక వాడలో గత కొన్ని నెలలుగా పేరుకుపోయిన డ్రైనేజీ, దుర్వాసనతో దోమలతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు, ఇండ్లలోని బావి ల లోకి మురుగునీరు ప్రవహిస్తోంది. మురుగునీరు నిల్వ ఉండడంవల్ల అనేక అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పారిశుధ్య కార్మికుల చేత పూడిక తీయించాలని, శానిటేషన్ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వీపనగండ్ల యువకుడు వీరస్వామి కనబడుటలేదు



**వీపనగండ్ల, ఫిబ్రవరి 27 నవభూమి-** వీపనగండ్ల గ్రామానికి చెందిన మేస్త్రి స్వాములు, గంగమ్మ దంపతుల ప్రథమ కుమారుడు వీరస్వామి వయసు 35 సంవత్సరాలు అదృశ్యమైనట్లుగా తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని స్థానిక ఎస్సై కె. రాణి తెలిపారు. తల్లిదండ్రుల వివరాల ప్రకారం ఈనెల 23 వ తారీఖున స్థానిక శివ స్వాముల వెంట శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి కాలినడకన వెళ్తున్నానని చెప్పినట్లు తెలిపారు. కాలినడకతో శ్రీశైలానికి నేను రాలేనని తిరుగు ప్రయాణంతో గ్రామానికి వెళ్తానని శివ స్వాముల కు తెలిపి తిరుగు ప్రయాణం అయినట్లుగా సమాచారం ఉందని తెలిపారు. కానీ ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు, సోదరులు ఎంత వెతికినా ఆచూకి లభించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్సై కే. రాణి తెలిపారు

## కర్రతో తండ్రిని చితకబాది చంపిన తనయుడు

**పరిగి, ఫిబ్రవరి 26 (నవభూమి)** కర్రతో తండ్రిని చితకబాదిన సంఘటన వికారాబాద్ జిల్లా, పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ ఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పిర్యాధిరాలు అయిన కరీమా బీ గ్రామం నారాయణ పూర్ పరిగి మండలం రావులపల్లి గ్రామానికి చెందిన తన అన్న చనిపోయిన విషయంలో దరఖాస్తు ఇవ్వగా విచారణ చేయడం జరిగింది. విచారణలో భాగంగా బుధవారం నాడు నేరస్తుడు అయినా పీర్ మహమ్మద్ ను పట్టుకొని విచారించగా నేరస్తుడు అయిన పీర్ మహమ్మద్ కు ఇద్దరు మగ పిల్లల సంతానం,అతను రావులపల్లి గ్రామ శివారులోని హైదరాబాద్ కు చెందిన సిద్దార్థ్ రెడ్డి ఫామ్ హౌస్ లో పని చేస్తూ అక్కడే నివాసం ఉంటున్నాడు. అతనికి కూలి పని చేస్తే వచ్చే జీతం కుటుంబ పోషణకు సరిపోనందున,సొంత భూమి ఉంటే వ్యవసాయం చేసుకొని బ్రతుకొచ్చు అని నిర్ణయించుకొని,తన తండ్రి అయిన అబ్దుల్ రహీమ్ ను రావులపల్లి గ్రామంలోని వ్యవసాయ భూమి విస్తీర్ణం ఏ 03-19 గుంటలలో తన వాటా తన పేరుమీద చేసి ఇవ్వుమని అడగగా అందుకు మృతుడు అబ్దుల్ రహీమ్ అంగీకరించనందుకు, నేరస్థుడు పీర్ మహమ్మద్ ఎలాగైనా తన తండ్రిని చంపితే భూమి తన పేరు మీద అవుతుందని సోమవారం నాడు రాత్రి పీర్ మహమ్మద్ పని చేసే ఫామ్ హౌస్ దగ్గరికి వెళ్ళగా,ఒంటరిగా ఉన్న తన తండ్రి ని చూసి ఇదే అదునుగా చేసుకొని గొడువ పెట్టుకొని కర్ర తో ఇష్టం వచ్చినట్లు కొట్టగా, అట్టి దెబ్బలకు చికిత్సా నిమితం హాస్పిటల్ కు తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయినాడని విచారణలో తెలిందని ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్‌తో టాటా మ్యాజిక్ దగ్ధం





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 26 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలోని బూరుగుపల్లి గ్రామ సమీపంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా టాటా మ్యాజిక్ వాహనం పూర్తిగా కాలిపోయింది... వివరాల లోకి వెళితే శివరాత్రి సందర్భంగా నెన్నెల మండలం గొల్లపల్లి గ్రామం నుండి వేలల జాతరకు వెళ్తుండగా మార్గమధ్యంలో బూరుగుపల్లి గ్రామ సమీపంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా వాహనానికి మంటలు చెలరేగడంతో వెంటనే స్పందించిన గ్రామస్తులు మంటలను ఆర్పి వేశారు. టాటా ఏసి వాహనం పూర్తిగా కాలిపోయిందని, వాహనంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ప్రాణాపాయం తప్పిందని గ్రామస్తులు తెలిపారు

## కల్వరాల గ్రామంలో జామే మజీద్ ప్రారంభోత్సవానికి, ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముస్లిం మైనారిటీ చైర్మన్ ఒబెదుల కోత్వాల్





**వీపనగండ్ల ఫిబ్రవరి 27 నవభూమి-** వీపనగండ్ల మండల కల్వరాల్ల గ్రామంలో ముస్లిం మైనారిటీ నాయకులు నూతన మస్జిద్ ప్రారంభోత్సవానికి ప్రతి ఒక్కర్ని ఆహ్వానించిన కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యులు, కల్వరాల గ్రామంలో నూతనంగా నిర్మించిన జామే మజీద్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముస్లిం మైనారిటీ చైర్మన్ ఒబెదుల కోత్వాల్, హాజరవుతారని మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి సర్దార్, ఎండి జావిద్, తెలిపారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ అధ్యక్షులు ఎండి సర్దార్, ఎండి జావిద్, మాట్లాడుతూ,,, కల్వరాల గ్రామంలో జామే మజీదు ప్రారంభోత్సవానికి జిల్లాలో ముస్లిం మైనారిటీ మత పెద్దలు అలాగే మండల పరిధిలో ఆయా గ్రామాల ముస్లిం మైనారిటీ నాయకులు ఆయా పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు హాజరవుతారని తెలిపారు. జామే మజీద్ ప్రారంభోత్సవానికి మండల నాయకులు గ్రామ నాయకులు ప్రతి ఒక్కరిని ఆహ్వానించిన కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు ముస్లిం మైనార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొంటారు

## పాత్రికేయులు దిలీప్ కుమార్‌కు మాతృ వియోగం

**జూలూరుపాడు, ఫిబ్రవరి 26 (నవభూమి ప్రతినిధి)** మండలానికి చెందిన పాత్రికేయులు, ఎస్ బి ఐ కస్టమర్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు నల్లగట్ల దిలీప్ కుమార్ మాతృమూర్తి సత్యా దేవి (71) బుధ వారం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈమె గుండెపుడి గ్రామానికి పెద్దలు కాళ్ళూరి వెంకటేశ్వరరావుకు స్వయాన చెల్లెలు.